# చీమలు

ఊరుకు ఫర్లాంగు దూరములో ఓ చెరువు.

ఆ చెరువు ఆ ఊరికి కన్నతల్లి లాంటిది. తల్లి తన బిడ్డకు రెండు రొమ్ములు కుడిపి పెంచినట్లు, చెరువు పూర్తిగ నిండితే రెండు కార్లు ఆ వూరి పొలాల్ని పారించి పండిస్తుంది. వర్షాల్లేక కుంటలు ఇంకిపోయి చెరువులు దగ్గరికయినయి. అందువల్ల ఉన్న నీటిని జాగ్రత్తగా పారించుకోవాల్సి వుంది. కట్టెమ్మటి ఉన్నోళ్ళ పొలాలు, పోను పోను పేదోళ్ళ పొలాలు. భూస్వాములకు తప్ప ఎవరికి పదెకరాలు లేవు. ఈ కారు ఆఖరి వరకు పారటం కష్టం.

పెద్ద భూస్వామి సీతయ్య దగ్గరి కెళ్ళి, "దొర! పేదోల్ల మీద ఓ కన్నుంచాలె" అన్నారు పేద జనం.

పారినంత వరకు పారించడం తప్ప మరో మార్గం లేదన్నాడు సీతయ్య.

రోజు తప్పించి రోజైనా సరె అందరి పొలాలకి నీరందాలని మిగతావాళ్ళ వాదన.

అందరు అలుగు దగ్గరున్న మర్రి చెట్టు కింద మైసమ్మ గుడి ప్రక్కన నిలుచోని చెర్లో నీళ్ళను, చెర్వు కింది పొలాలను చూస్తున్నారు.

"ఈ వున్న నీళ్ళను అందరి పొలాలకు పంట చేతికొచ్చే వరకు పారించడం కష్టం" అన్నాడు భూస్వామి సీతయ్య. అందరికంటె అన్ని వున్నవాడు వయసులో అరవై దాటినవాడు. అప్పులు యిస్తుంటాడు. అందుకని అందరు ఆయన్ను దొర అంటారు. అంతేకాదు ఆయన పుట్టుకతో కూడ వెలమ దొర.

"అట్లెట్లా దొరవారు" అన్నాడు షావుకారు రంగయ్య తన పొలం పారకుండా పోద్దేమోనని.

"ఎట్టేంది స్టాకు లేకున్న పందార ఇస్తవా నీవు" సీతయ్య. రంగయ్య జీవంలేని నవ్వు నవ్వి వూరుకున్నాడు.

'వున్న ఎకరం పారకపోతే యిగ ఎండిల్లే' అన్నాడు వడ్లెరి పెంటయ్య.

"నాకు ఇరవై గుంటలు. అది ఎండి పోతే మా పని వుత్తదే" సంకలోని సంచిని సర్దుకుంటు అన్నాడు మంగలి మల్లయ్య.

"ఇప్పుడు వొక్క ఆన బడితేనా" అంటూ పెదవులను అదిమి వొదిలాడు నీరుడుకాడు శివయ్య. (నీరుడుకాడు

చెరువు నీటిని పొలాలకు పారించే వ్యక్తి)

"సూడండి మొత్తం సెరువు కింద పారుగడి ఆరొందల ఎకరాలు. కట్ట దగ్గర వున్న భూస్వాముల మూడొందల ఎకరాలు పారితే మా ఎక్కువ. యిగ మిగిలిన వాళ్ళు ఆశవొదులుకోవాల్సిందే" అంటూ శివయ్య చిట్టా విప్పుతు అందరి వైపు చూశాడు. అంతేకాదు నేను సెప్పేది నిజం అన్నట్టు కదిలాడు.

"అంటె ఆల్లకె కడుపుంది. ఆల్లె అన్నం తింటరు, మాకన్న మొద్దు" గొండ్ల సిద్దగొని పాపయ్య.

"అట్లని కాదు. ఉన్న నీళ్ళు మొత్తం పొలమైతె పారదు" - ఈసారి శివయ్య గొంతు తగ్గి చూపులు తడబడ్డాయి.

"అంటె" బంటోల్ల పిట్టెల రాములు

"దినం తప్పించి దినం పెట్టినా మీది పొలం పారి కింది పొలం సగం గూడ పారదు. నేను వున్నది వున్నట్టు చెపుతున్నా" అన్నట్టు చూశాడు శివయ్య.

"అట్లెందుకు మీది పొలం వదిలి కింది పొలమే పారిస్తే" కురుమ బీరప్ప సలహా.

సీతయ్య బీరప్ప వైపు అదో మాదిరిగా చూశాడు.

"బీరప్ప అంత అలకగ మాట్లాడకు. కింది పొలం వాళ్ళు కిరాయికి దున్నిచ్చి మొలక చల్లినోల్లే. ఒగందుకు వాళ్ళు వోర్చుకోవాల్సిందే గాని, మీది పొలం వాళ్ళందరు గొడ్డు, గోద వున్నోళ్ళు. ఆ పొలం పారితే గింజలొదిలి పెట్టు, గడ్డన్న

దక్కాలి గద, లేకపోతే ఆ నోరులేని పసులు బతికేది ఎట్లా" అని మట్టారెడ్డి అనగానే -

"అవునవును మేము పసులకంటె ఈనమాయె" చింతకింది అయిలయ్య అందుకున్నాడు.

"మనం మనం తగాద పడేదెందుకు అందరం కల్సి ఎమ్మార్వోక్ దరఖాస్తు పెడదాం. వాళ్ళు ఎట్లా సెప్పితే అట్లా" సీతయ్య.

"సర్కారోళ్ళు పేదల నోళ్ళు గొట్టి పెద్దోల్లకు పెట్టేటోల్లాయె. ఆల్లేమి సెపుతరు, మన ఊరు సంగతి మనమే తేల్చుకోవాలె" బీరప్ప.

"అదిగో సర్‌పంచ్ గూడ వొస్తున్నాడు. ఆయన ఏమంటాడో యిందాం" మట్టారెడ్డి. సీతయ్య తరువాత ఆ వూర్లో మంచి ఆస్తిపరుడు రెడ్డియే. అంతేకాదు ఆయన రాజకీయాల్లో గూడ తిరుగుతువుంటాడు.

"సర్‌పంజి మాట మీరింటారా. ఆయన మావోలెనె పూటకు లేనోడాయె" అయిలయ్య.

మోకాలి వరకు ముతకదోతి, అంగట్లో కొన్న తెల్ల అంగి. సగం నెరసిన జుత్తు. బుజం మీద ఎరుపు తెలుపు గీతల కండవ. చదువు చాయల్లేని అమాయకపు చూపులు.

"వున్నా లేకున్నా మీరంతా ఎన్నుకున్న సర్‌పంచ్ గదా!" మట్టారెడ్డి.

ఆ వూరి సర్‌పంచ్ స్థానం ఎస్.టి.ది. అతను వుండే

విధానం, మాట తీరుని బట్టి 'ఎరుకలి సాయన్నె' అంటారు గాని 'సర్పంచ్'గారని ఎవరు పిలవరు. కులవృత్తి తప్ప ఆయన మరోపని గూడ చేయలేడు. ఈ మధ్యనే సంతకం చేయనేర్చుకున్నాడు. సర్పంచ్ అందరి మధ్యకొచ్చి సీతయ్యకు, మట్టారెడ్డికి నమస్కరించి నిలుచున్నాడు.

చెరువులోని నీరు గూర్చి, పారవల్సిన పొలం గూర్చి తలా ఓ మాట అంటువుంటె అన్ని వింటు నిలుచున్నాడు.

"మట్టి తవ్వినోడు. కట్ట పోసినోడు కనపడకుంటాయె" అంటు శివయ్య వచ్చి సాయన్న పక్కన నిలుఃనోని ఏమి చెపుతాడో వినాలని చూస్తున్నాడు. సీతయ్యను, మట్టారెడ్డిని, చెరువును, చెరువు కింది పొలాలను అక్కడ నిల్చున్న పెద్ద-చిన్న రైతులందరిని చూస్తూవున్నాడు సర్పంచ్ సాయన్నగారు.

"సర్పంచ్ చెపితే మాకు సమ్మతమే" అన్నాడు మట్టారెడ్డి. సర్పంచ్గ సాయన్న పేరును సూచించింది తానె కనుక తన మనిషి అన్న నమ్మకం.

"అంతే గద" అన్నాడు సీతయ్య. తన పొలం తరువాతె మట్టారెడ్డిది. ఆయన తన పొలం పారె పతకం ఎలాగో వేస్తాడన్న నమ్మకం.

"యిక యినందెవరు మేమేనా" అన్నారు అయిలయ్య, బీరయ్య, పాపయ్య ఒక్కసారె!

"నేను సెప్పేది ఏమున్నది అందరం ఎట్లా అనుకుంటె అట్లనె" సర్పంచ్.

"ఊరు సర్‌పంచ్‌వి, నీవు ఏది సెప్పినా దానికి విలువ వుంటుంది" మట్టారెడ్డి.

"అందునా నీకా చెర్వు కింద పొలం లేదు తన మన అనుకోవడానికి. కాబట్టి నీ మాట సెల్లుతుంది" సీతయ్య.

"నా వొక్కని మాట ఎందుకు? నలుగురు ఎట్టా అంటె అట్లానె" సర్‌పంచ్.

"గందుకె నీకు తోసింది నలుగురికి నచ్చేది సెప్పు" వీరప్ప.

"నచ్చుతదో నచ్చదో నీకు తోసింది నీవు సెప్పు" శివయ్య.

అందరివైపు మరోసారి చూసి, ఎందుకో చివరి పొలం వైపు చూశాడు. ఆ తరువాత తూము దగ్గరి పొలాల వైపు చూశాడు. ముదురు పచ్చగ తలలూపుతున్నవి. సరిగా నీరందని చివరి పొలాలు కొసలు మాడి బెల్లం రంగులో వున్నవి. మొత్తం చెరువు కింద పొలాన్నంత చూస్తున్నాడు.

"ఈ వున్న కొన్ని నీళ్ళు అంతట పారవన్న సంగతి గూడ ఆలోచించు" సీతయ్య.

"ఏదో ఓటి చెప్పు" మట్టారెడ్డి.

"ఎలచ్చన్ల ఎక్కువ ఓట్లు వస్తే గెలిచినట్టు, ఎక్కువ మంది ఏదంటె అదె" అన్నాడు. అప్పుడు ఆయన ఎవరి వైపు చూడలేదు.

ఆ మాట అనగానె సీతయ్య ముఖం చిన్నపోయింది. మట్టారెడ్డికి మాట రాలేదు.

చెర్లో నీళ్ళన్ని మీది పొలం పోకుండా కాలువగుండా పోయి కింది పొలం పారుతున్నట్టు, పై పొలాలు ఎండిపోతున్నట్టు అనిపించగానె వెంటనే మాట మారుస్తూ "ఇదంత ఎందుకు, సర్కారోల్లు ఎట్ల సెప్పితె అట్టనె. పాపం సాయన్నను ఎందుకు ఇరకాటంలో పెట్టాలె" మట్టారెడ్డి.

సర్‌పంచ్‌ని చెప్పమని, ఆయన చెప్పింది వినకుండా మాట మారుస్తున్నందుకు, "ఊరు, ఊరికి ఓ పంచాయితి బోర్డు ఉన్నంక సర్కారు దగ్గర్కెందుకు? యిక్కన్నె తెంపుకోవాలె" అన్నాడు అయిలయ్య.

"అంతే మరి" బీరప్ప గొంగడిని ఎగేస్తు, గొడ్డలిని నేలకు పొడుస్తూ అన్నాడు.

"ఆ సంగతి వొదిలేయి. యిప్పుడు కింది పొలం వొదిలేసినంక రేపో మాపో అనొచ్చి చెరువు నిండితే, ఎండిన పొలం మల్ల సేతికొస్తద?" అని సర్‌పంచ్‌గారు అనగానే అంతె అన్నట్టు కింది పొలాల వాళ్ళు తలలూపారు!

పై పొలాల వాళ్ళు మౌనంగా అక్కడి నుండి కదిలారు. వాళ్ళ వెనకాల అందరు.

* * *

ప్రభుత్వం సారా వద్దన్నా గడీలల్లో సారా కాగుతూనే వుంది. మట్టారెడ్డి పటేలు గడిలో అందరూ కూడి కాపుసార తాగుతూ కూర్చున్నారు. సేవకపు రాములు అందరికి

సారాయి పంచుతు చిట్టుల్యాలను, కారపు శనిగలను ఆకులలో అందిస్తున్నాడు.

మట్టారెడ్డి తల నిండా ఆలోచనలే! సీతయ్య మట్టారెడ్డి మనస్సులో మంటను రాజేస్తున్నాడు.

"సాయిలును నమ్మితే లాభం లేదు. ఏదో ఒకటి అనేసినంక దాన్నే నలుగురు సయి అన్నంక తొలగటానికి వీలుండదు" దూరంగ దర్వాజ దగ్గర గోడ నీడన కూర్చున్న శివయ్యను దగ్గర్కిరమ్మని సైగ చేస్తు తాను బంకుల్ల నుండి బయటి దర్వాజ వైపు నడిచాడు. మిగతా వాళ్ళు సారాను మింగుతు పొంకనాలు కొడుతున్నారు.

"దొరల పొలాలు పండితె నాలుగు రోజుల కూలైన దొరుకుతుంది" అన్న మట్టారెడ్డి మాటలు మరి మరి గుర్తుచేసుకుంటు -

"కూలోని దగ్గర్కి కూలికి పోకూడదట, పాలోని దగ్గర్కి పనికి పోకూడదట. ఆకరి పొలాలు పారినా మనకే మొరుగుతుంది" అంటు నవ్వుకుంటున్నారు.

సీతయ్య, మట్టారెడ్డి మాట్లాడుకున్నారు.

సాయన్న కోసం కబురుపంపి, ఆయన ఊళ్ళో లేడు, పట్నంరి వెళ్ళాడని, రెండు మూడు రోజుల దాకా రాడని కూడ తెలుసుకున్నారు.

కూలి చేసుకునే అందరికి ఆ రాత్రి కూలి దొరికింది. గొడ్డల్లు నూరుకుని ఊరు చుట్టు నాలుగు వైపుల నడిచారు.

మరునాడు సర్పంచ్ భార్య ఎంకమ్మ, సీతయ్య దొర ఇంటి ముందు నెత్తి కొట్టుకుంటూ నిలుచోంది. దొర ఊళ్ళో లేడని, తిరపతికి పోయిండని సేవకపు రాములు చెప్పాడు. మట్టారెడ్డి ఇంటి ముందు రొమ్ము బాదుకుని మొత్తుకుంది. ఆయన ఏదో పార్టీ సభని పట్టణంలో ఉన్నాడన్నారు. దిక్కు తోచని స్థితిలో ఊరంతా తిరుగుతు ఏడుస్తూ వుంది.

సాయిలుకున్న సర్పంచ్‌గిరి వద్దని చెపుతు వాడ వాడ తిరిగింది, మనిషి మనిషికి చెప్పింది.

ఆమె స్థితిని చూసి సాటి ఆడవాళ్ళు అంగలార్చుతు ఆ రోజు చెట్లు నరకడానికి వెళ్ళిన తమ తమ మొగలను, ఎనక ముందు ఎరగని ఎ(రోల్లని, తమ చేతులని తామే నరుక్కునే మూర్ఖులని తిట్టిపోసారు. ఆ రోజు తెల్లవార్లు గొడ్డళ్ళ చప్పుడు చెట్లు కూలుతున్న శబ్దం గుర్తొచ్చి, అన్యాయం అంటె అన్యాయం అన్నారు.

అడవిలో అర్ధనగ్నంగా తిరుగుతున్న సాయిలు నర్కివేయబడ్డ ఈతచెట్లను చూస్తువున్నాడు. చేతిలో కొడవలి. చెదలు పట్టిన ఈత మట్టలను చూస్తూ మూగగా ఏడ్చాడు.

మళ్ళీ ఓ చెట్టు పుట్టి మట్ట పెరగడానికి ఎన్నేండ్లు కావాలి? అప్పటి వరకు తాను ఏంచేసి బతకాలి? మరోపని ఏదీ రాదు. మడి మాన్యాలు లేవు. తాత, తం(డి ఇదే పని చేస్తు వచ్చారు. తాను ఇదె పని. ఈత చెట్లె తమ ధనం, ధాన్యం. ఈత చెట్లె బతుకు! తన బతుకులో ఎందుకు నిప్పులు పోసిం(డో

సాయిలుకు అర్థం కాలేదు. సర్పంచ్ కావటమే నేరమైపోయి నట్టుంది. యింతకు ముందు సీతయ్యదొర సర్పంచ్ సేస్తే సర్పంచ్ దొరన్నారు. సర్కారుగాలికి తనను సర్పంచ్ చేసి అతి కష్టంగా సాయన్న అన్నారేగాని, సర్పంచ్ సాయిలు అని గూడ ఎవరు పిలవరైరి. పిలవకుంటె పిలవకపోయిరి, తన నోట్లో మన్ను ఎందుకు పోసినట్టు?

"కాపు సార మత్తులో ఈత చెట్లన్ని నర్కేసింద్రు కాని ఈ వూరోల్లకు కల్లు కరువొద్దని మర్సింద్రు" అని తెల్లారి ఓ పండు ముదుసలి గుర్తు చేసేసరికి అందరు నోరు తెరిచారు.

"తట్టలు - తడికెలు, గంపలు - గుమ్ములు ఏం బెట్టి అల్లుతరు, పరాయి ఊరే గతి. అయినా ఏం పోయే కాలమిది? కూలికి యిసం తాగటం అంటె గిదేనేమో?" అంటూ ఆడవాళ్ళు నోళ్ళ మీద చేతులేసుకున్నారు. అంతేగాదు "తాగిన నోరు ఆముదాలు బుక్కిందట" అంటు మగవాళ్ళకు చురకలు వేసారు. చేసిన పనికి లెంపలేసుకున్నారు. పటేలోని పన్నాగానికి పళ్ళు కొరికారు. దొరోని మోసానికి బుసలు కొట్టారు. సాయిలు, సాయిలు భార్య ఎంకమ్మ మాత్రం ఊరొదిలిపోయారు.

*    *    *

నాలుగు రోజుల తరువాత -

ఓ గుంపు ఆవేశంలో రక రకాలుగ మాట్లాడుతు వొచ్చారు.

క్రితంలో వాళ్ళు -

"అయ్యా నీ బాంచలం"

"తండ్రీ నీ కాల్ మొక్కుతం"

"మహాతండ్రీ నీ గులాపోల్లం"

"కల్లాలు చల్లగుండాలె, తమ రాసులు పెరగాలె, సొలెడు గింజలు సెప్పుండ్రి" అంటు కాళ్ళ వేళ్ళ పడె అర్ధనగ్నపు మగవాళ్ళు గుంపుగ మట్టారెడ్డి గడి ముందు నిల్చున్నారు. వాళ్ళ, వాళ్ళ చేతుల్లో వాళ్ళ వాళ్ళ పనిముట్లున్నాయి. వాళ్ళ వెంటవున్న వాళ్ళ కుక్కలు తమ తమ యజమానుల ఆందోళనను పసిగట్టి గడి వైపు చూస్తు మొరుగుతున్నాయి. గడి లోపల అరిచే కుక్క చప్పుడు ఊరంతా వినిపిస్తుంది. ఆ చప్పుడు మన ఊరకుక్క చప్పుడున్నట్లు లేదు.

అడవి జెంతువు గాండ్రించినట్టుంది.

"పటేలు బయటికి రావాలి "...... ఒకడు

"ఈత చెట్లను ఎందుకు నరికేసిండ్రో సెప్పాలి .... " మరొకడు.

"భూమాత యిచ్చిన చెట్టును గీసుకొని కల్లో, నీల్లో అమ్ముకొని బతికేటోల్లం. ఇగ ఇప్పుడెట్ల బతకాలె" అంటు గీత పనివాళ్ళ ఆందోళన.

అన్నీ వింటూ అనుకోని ఈ తిరుగుబాటుకు ఖంగుతిన్న మట్టారెడ్డి ఎటూ తోయక దిడ్డి దర్వాజ గుండా తన మనిషిని సీతయ్య ఇంటికి పంపించాడు.

కొంత సేపటి తర్వాత అతను తిరిగొచ్చి వణుకుతున్న గొంతుతో

"అక్కడి పరిస్థితి ఇంకా గందరగోళంగా వుంది. అక్కడంత ఆడోల్ల గుంపు'

"అమ్మా బుక్కెడు సలి బువ్వ"

"తల్లీ ఓ పాత చీర"

"ఈ సాపలో ఏ సాప కావాలో సూడుం(డి తల్లి" అంటూ, అందరి వాకిల్లలో, అల్లుకొచ్చిన ఈత సాపలను పరిచి, వాళ్ళిచ్చింది తీసుకొనేటోల్లు - ఈయల్ల వాళ్ళ మాటలే మారిపోయినయి.

"అదె మేం బతుకొద్దా, దొరలు, పటేండ్లే బతుకుతర" ఒకరు.

"ఆల్లకు ఎకరాల కొద్ది పొలాలు, సెలుకలున్నయి" మరొకరు.

"మాకేముంది, రెక్కాడితే డొక్కాడె" ఈతాకుతో చాపను అల్లుతు ఓ స్త్రీ.

"ఈతాకు మా బువ్వ, ఈతాకు మా బట్ట" మరో స్త్రీ.

ఆమె చేతిలో ఈతాకులు, అంతకు ముందు అల్లిన చాప చుట్ట చేతికి వేలాడుతుంది.

వాళ్ళ మధ్యన నడుం కట్టుకుని వాళ్లు అనే మాటలను బలపరుచుతు, అనవల్సిన మాటల నందిస్తు నిలుచుంది ఎంకమ్మ. ఇల్లు ఎల్లని దొరసానులు జరుగుతున్నదేందో

"పురుడునాడు పెట్టిన పేరు నారాయణ.
పెరుగుతువుంటె పిలుస్తున్న పేరు నారిగ
ఇపుడు ఆ రెండు పేర్లు ఆరిపోయినయి"

"వూరి దొర ఏమంటుండో" గుంపులోని ఓ పెద్దమనిషి ప్రశ్న

"చిన్నపుడు తల్లి ఆకిలి ఊకుతుంటె, ఆకిలి చివర్న పేడను కూడేసేది. కాస్త పెరిగినంక రేల ఆకును నోట్లో పెట్టుకుని ఈల వేస్తు మా గొర్రెలను, మేకలను మలుపుతు వాటి పిల్లలకు పాలు కుడుపేది. పెద్దయినంక తండ్రి అరక ఎనక వాని అరకను నడిపేది. బండి కడితే కోడెలను దౌడు తీయించేది. వాడు మా దగ్గర పెరిగినోడే. ఈయల్ల పాము కరిసిందని బయట పెడితిమా పోలీసు కేసయితదని అంటున్నాడు దొర" అప్పుడే అక్కడికొచ్చిన సర్పంచ్ సమాధానం. సర్పంచ్ దొర పంజరంలోని చిలుక.

అదే మాట వాకిళ్ళు దాటింది. వాడలు దాటింది. పొద్దు బారెడెక్కే వరకు ఊరంతా పాకింది.

నారాయణకు పేళ్ళీడు వచ్చినా దొర అప్పు ఇవ్వ లేదు.

ఇచ్చినా యియ్యకున్నా ఈ ఏడు కొడుకు పెళ్ళి ఎట్లనన్న సెయ్యాల్సిందే అని ఈ మధ్య తండ్రి రాజయ్య అంటువుండె

"పోలీసుకేసయితే పీనుగను పగలజీరవల్సి వస్తది" గ్రామాధికారి ప్రకటన.

"సచ్చినోడైతే రాడు గదా, నవిసే సచ్చిండు నా కొడుకు"

అడిగిన వాళ్ళతో అన్నాడు రాజయ్య.

మాల వాడంతా నోరుమూసుకున్నా, కళ్ళు మాత్రం కన్నీటిని కారుస్తునే వున్నాయి. రాజయ్య కొడుకును తలచుకొని తలచుకొని ఏడుస్తున్నాడు. తల్లి చచ్చినంక తను కంటికి రెప్పలగా కాపాడుకొన్నది చెప్పుకొని చెప్పుకొని ఏడుస్తున్నాడు "సెయ్యేత్తు కొడుకు సాటంత సాతీ" అంటు రొమ్ము కొట్టుకుంటు వున్నొక్కడు పోగ అన్ని శక్తులు ఉడిగిపోయి కుప్పకూలి పోయిండు రాజయ్య.

*　　　*　　　*

అది దొర భవంతిలోని మధ్యహాలు. అందులో అంతకంటె ముందు తరం వాళ్ళు చేయించిన నగిసీలు చెక్కిన కుర్చీలు వేసి వున్నాయి. వాటికి ఎదురుగ టీ పాయ్ వున్నది. ఆ హాల్లోని గోడలకు వాళ్ళ వంశస్థుల ఫోటోలు వున్నాయి.

సాయంత్రం వేళ....

భవంతి చుట్టువున్న రకరకాల చెట్లు, పూలు, అవి వెదజల్లే పరిమళాలు. పెద్ద దొరసాని మల్లెలను మాలగ అల్లుతు ఓ కుర్చీలో కూర్చున్నది. పని మనిషి ఓ పల్లెంలో మామిడి పండ్లు తెచ్చి టీ పాయ్ మీద పెట్టి దొరసాని మాట కోసం చెవులుంచి, సైగ కోసం కళ్ళుంచి నిలుచుంది.

"రామి, పంతులు వస్తున్నాడేమో చూడు" అల్లుతున్న పూలవైపు చూస్తు అన్నది. పని మనిషి అక్కడి నుండి కదిలి

భాష కందని శబ్దం చేస్తూ అందిన చోటును అందుకున్నాయి. క్షణంలో టైగర్ ఊర కుక్క నోళ్ళల్ల రక్తం వొడుస్తున్న మాంసం ముద్దలుగ మారిపోయింది.

మట్టారెడ్డి నోరు తెరిచి చూస్తుండిపోయాడు.

ఏప్రిల్ 1995 రచన